Regd No H/NL 18

ఏడ్రిపతి 40 పైసలు

శుక్రవారం 27-12-74

'ఆల్‌విటాల్'

నరముల పటుత్వము, రక్తపుష్టి
దీర్ఘశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.

220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.

ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 52

అన్నిరకములైన ఫ్యాన్సీవస్తువులకు
సందర్శించండి

ఉమామందిర్
ఫ్యాన్సీస్
ట్రంకురోడ్డు
నెల్లూరు

# అనుకూలురే కించపరచారు!

సన్మానాలు, స్వాగతపత్రాలు సామాన్యంగా ఒక వ్యక్తిని కర్తవ్యనిష్ఠలో ప్రోత్సాహపరచడానికి, ప్రజానురక్తిని ప్రదర్శించడానికి ప్రయోజనపడాలి. కాని ఆలిండియా కాంగ్రెసు కార్యదర్శి పదవి స్వీకరించి రాజధానికి తొలిసారి వచ్చిన పి. వి. నరసింహారావుకు జరిగిన సన్మాన కార్యక్రమాలు దానికి వ్యతిరేకమే అయినాయి.

వ్యక్తుల్ని పదవులే గొప్ప అనుకునే యీనాడు, విలువలు మారాయిగాని ఒకనాడు కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శి పదవులు పొందడమే మహద్భాగ్యం అనుకొనేవారు కాంగ్రెసువాదులు. కాంగ్రెసు అధ్యక్షుణ్ణి రాష్ట్రపతిగా పరిగణించి, భారతీయులకు మకుటంలేని చక్రవర్తిగా పర్ణించిన రోజులు అవి. అందుకే జవహర్లాల్,

**మా హైదరాబాదు విలేఖరి**

రాజేంద్రప్రసాద్‌లు ప్రధాని, రాష్ట్రపతిగా స్వాతంత్ర్యం రాకముందే ప్రజల హృదయాలలో స్థిరపడిపోయారు.

అటువంటి కాంగ్రెసు పదవులలో కార్యదర్శిత్వం ఎంతో బాధ్యతాయుతమైనది. కేంద్రకాంగ్రెసు నాయకులు ఆ పదవిని తెలుగువారికివ్వగా అప్పగించినది బహుకొద్ది మందికి. మరి ఒక ప్రాంతీయ ఆందోళనకు బలి అయిన ముఖ్యమంత్రిగానో, శేముషీవంతుడుగానో పి. వి. కి యీ పదవిని అప్పగించారు. స్థానిక ముఠాలనుండి వేరుపడడానికి ఆయనకు లభ్యమయిన ఒక మహదవకాశంగా దీనిని ఉపయోగించుకోవల్సి వుంది.

కాని పి. వి. ని తమనిధగా చేసుకోవాలనే ముఠారాజకీయవాదులు ఆయన కాళ్ళ

—కొరవ 2 వ పేజీలో

# 'మాగతి ఇంతేనా?'

**—మంత్రి రంగారెడ్డికి శ్రీనివాసులురెడ్డి మొర**

19 తేది కోట సభలో ఎం. ఎల్. ఎ. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి విసుర్లు, మొరలు ఆసక్తిదాయకంగానూ, బాధ కలిగించేవిగాను వున్నాయి—

48 మంది స్వతంత్ర శాసనసభ్యులం కాంగ్రెస్ ప్రవేశానికి దరఖాస్తు పెట్టుకున్నాం. 9 మందిని మాత్రం చేర్చుకున్నారు. కొందరు మా ప్రవేశానికి అడ్డుపడుతున్నట్లుంది. ఢిల్లీకి పోయే రైలు ప్రయాణీకులం, మధ్యలో ప్రయాణీకులను ఎక్కనివ్వకుండా తలుపు బిగించినట్లుంది వీరి మనస్తత్వం. నేను కాంగ్రెస్‌వాణ్ణి కాకుంటే ఈనాటి రాష్ట్ర కాంగ్రెస్ అధిపతులు ఏనాటి కాంగ్రెస్‌వాళ్లు? రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడే కాంగ్రెస్ అభ్యర్థితో పోటీచేసి ఓడిపోయినవ్యక్తి—అంటూ శ్రీ శ్రీనివాసులు రెడ్డి రంగారెడ్డిగారిని సంబోధిస్తూ యిట్లా అన్నారు—

మీరు పితృతుల్యులు; నాకు రాజకీయ గురువులు. మీ ప్రోత్సాహంతోనే నేను వున్నతస్థితికి వచ్చాను. కాంగ్రెస్ ప్రవేశానికి దివ్య తేజపత్రుకొని కాంగ్రెస్ ఆఫీసు ముందు వేచివుంటే నిలబెడమంటారా? దర

**మా విలేఖరి**

ఖాస్తులు పునఃపరిశీలించుకొని ప్రతిపక్షములుగా వుండమంటారా? ఏమిచెప్తారు? ఈ విషయంలో మీరు సంపూర్ణ ఇవ్వాలి. మీరు ఏదైనాచెప్తే ఆచరిస్తాను. —అని రంగారెడ్డిగార్ని సంబోధించారు శ్రీ శ్రీనివాసులురెడ్డి. శ్రీనివాసులురెడ్డిగారి మాటల ధోరణిచూస్తే మాగతి ఇంతేనా అన్నట్లుగా వుట్టింది.

—కొరవ 6వ పేజీలో

క్వాలిటీకి! క్వాంటిటీకి!

క్వాలిటీ వైన్సు

కుమ్మరివీధి ★ గూడూరు

(నెల్లూరుజిల్లా)

అన్నిరకములైన విస్కీ, బీర్, జిన్, రమ్, బ్రాందీ టోకుగా
మాడరేట్ ధరలతో విక్రయించబడును.

క్రిస్టమస్, క్రొత్తసంవత్సర శుభాకాంక్షలు

మీ
యం. మధుసూదనరెడ్డి

జమీన్ రైతు

శ్రీ ఆనంద మార్గశిర శుద్ధ త్రయోదశి
27-12-1974 శుక్రవారం

## తీపు నిజాలు!

ఏ ఉద్యమమైనా వున్నతాదర్శాలతో, వుత్తమ లక్ష్యంతోనే ప్రారంభమవుతుంది. కాని అది క్రమేణా వుద్యమకారుల చేయిదాటి; స్వార్థపరులు, అసాంఘిక శక్తుల అధీనమవుతుంది. ఉద్యమ లక్ష్యం నెరవేరకపోగా, ఉద్యమము వుద్యమ కర్తలు అప్రతిష్ఠపాలవుతారు. దేశానికి, ప్రజలకు జరిగే నష్టం వేరే సంగతి. మనదేశంలోని వుద్యమాల తీరు ఇటీవల ఈవిధంగా వుంటున్నది. మహోన్నతంగా బీహారులో వుద్యమాన్ని ప్రారంభించిన శ్రీ జయప్రకాష్ ఈ వాస్తవాన్ని ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నట్టు వారి ప్రకటనవల్ల స్పష్టమవుతున్నది.

బీహారు వుద్యమంలో అవినీతిపరులు ప్రవేశించారని జయప్రకాష్ వాపోతుంటున్నారు. ఉద్యమనిధులకుగా 27 లక్షల మేరకు కూపన్లు జారీచేస్తే, అందులో 16 లక్షల విలువగల కూపన్లకు ఎటువంటి లెక్కలూ లేకుండా డబ్బు వసూలు చేశారని; కూపన్లమీద నమూదైనమొత్తం కంటే ఎక్కువ వసూలుచేశారని; తనకు సహకరించిన వర్గాల నిధిసేకరణలో కూడా చాలా అవకతవకలు జరిగాయని జయప్రకాష్ చెప్తున్నారు. పూర్తి విప్లవం అంటే తన అభిప్రాయంలో కేవలం అధికారంలో వున్న వ్యక్తులు మారడం కాదని, ఆర్థిక సామాజికవ్యవస్థ మారడమని; కాని తన వుద్యమాన్ని బలపరుస్తున్న పార్టీలు దానికి సంకుచితమైన నిర్వచనాన్నిస్తున్నాయని జయప్రకాష్ అంటున్నారు. దీనిని జయప్రకాష్ స్పష్టంగా వివరీకరించారు. డాక్ పాయ్, ఆద్వానీగారలు పూర్తి విప్లవమంటే జనసంఘం అధికారంలోకి రావడమేననీ; చరణ్‌సింగ్ అధికారంలోకివస్తే భారతీయ లోక్‌దళ్ విప్లవం వచ్చినట్లు భావిస్తుందని జయప్రకాష్ వుద్ఘాటించారు.

జయప్రకాష్ గొప్పతనము, ఆయన నాయకత్వంలోని శిష్టత వాస్తవాన్ని గుర్తించడంలో, నిస్సంకోచంగా ప్రకటించడంలోనే వుంది. బీహారు క్రాంతు ఉద్యమాన్ని తమతమ రాష్ట్రాల్లో కూడా ప్రారంభించాలని వుద్యుక్తులవుతున్న నాయకులను, శక్తులను చూస్తే జయప్రకాష్ చెప్పింది ఎంత నిజమో తెలుస్తుంది. జయప్రకాష్ చెప్పింది చేదు నిజం కాదు; తీపు నిజమే!

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

పట్టుకొని క్రిందకు లాగాలనే కృషిచేశారు. ఆయన అంతస్తు పెరిగితే మళ్ళీ ఒక్కొక్క సమస్య. తామే వేసిన వేదమొక్క అన్న వారయి కూర్చున్నది; ఇప్పుడు వేటితే ఫలితము అవుతారని వారిభయం. ఆ దుశ్చేత రెండువిధాలా ఉపయోగమని గాంధీ భవన్‌లో పి. వి. సన్మాన వేదికను రణరంగంగా మార్చేశారు.

బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో మొదట స్థాపైతొట్టు కాంగ్రెసు నాయకులయి, తర్వాత యూత్‌కాంగ్రెసు నాయకులయిన జైపాల్‌రెడ్డి, గోవర్ధనరెడ్డి వంటివారు శాసనసభ్యులయారు. అంతే యూత్ కాంగ్రెసు ఒకనాయకత్వ అండదండలు కాని పార్లమెంటరీ పదవులు సంపాదించు కానీ పరమపద సోపాన పటంగా రూపొందింది.

శనివారం గాంధీ భవన్‌లో పి. వి. సన్మానసభను ముష్టియుద్ధప్రదర్శనశాలగా మార్చిన యూత్ కాంగ్రెసు వాదులుకూడా ఇటువంటివారే. ఇదివరకు ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో గలాటాలకు కారణభూతులు, డాక్టరు చెన్నారెడ్డి ఆట్టె దాడిచేసిన ప్రముఖులు యీనాటి ముష్టియుద్ధ ప్రదర్శనశాలలో ముఖ్యపాత్ర వహించారు. అయితే యీసారి మాతృసంస్థ అయిన కాంగ్రెసు కార్యాలయం ప్రాంగణంలో యీ ప్రదర్శన జరగడం విశేషం.

అసలు విమానాశ్రయంలో స్వాగత సన్నాహాలలోనే యీ సంఘర్షణ వచ్చివుండేది. స్వాగతం ఏర్పాట్లలో ప్రాముఖ్యత వహించిన వారిలో ఏడాదిక్రిందట పి. వి. పక్షాన్ని, వెంగళరావుపార్టీ నాయకత్వాన్ని వ్యతిరేకించినవారు హెచ్చుగా వున్నారు. సన్మానసంఘ నాయకులుగా కొందరు మంత్రులుకూడా ఉన్నారు. కానీ యూత్ కాంగ్రెసు పేరుతో చెలామణి అవుతున్న బ్రహ్మానందరెడ్డి వర్గీయులు పి.వి.ని అక్కడే గాంధీభవన్‌కు పోవడానికి అభ్యంతరం తెలిపారు. ఎందుకంటే ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిర్మాణంచేసిన యూత్ కాంగ్రెస్ కమిటీలో తమకు ప్రాధాన్యత లేదని వారికి కోపం.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం సందర్శన తన ప్రథమ కర్తవ్యం అని పి. వి. వారికి నచ్చచెప్పాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పి. వి. సహోద్యోగులుగా వచ్చిన వారే పి.వి.ని చిన్నబుచ్చడానికి కారకులయారు.

సభకు అన్నివర్గాలవారూ వచ్చారు. సభకు ఆటంకం చేస్తున్నది పి. వి. వ్యతిరేకవర్గం అనుకొని పరోక్ష బంధువర్గం వచ్చి వారిని అమాంతంగా వేదికపైనుండి క్రిందకు నెట్టేశారు. ఇదంతా చూస్తున్న ఇంకొకవర్గం రాళ్ళు విసరడానికి పూనుకున్నారు. వేదికమీద సర్దుబాటు చేయడానికి ప్రయత్నించిన బొగ్గారావుకూడా తోకముడవాల్సివచ్చింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు వీరమాచనేని మైకులో మాట్లాడాలని ప్రయత్నిస్తే మైకు తీసిపారేశారు. ముఖ్యమంత్రి వెంగళరావు గాంధీభవన్‌కు వచ్చి హాలులోనికి రాకుండానే వెళ్ళిపోయారు.

ఇంత సిగ్గుచేటు సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ పి. వి., యువకులు తమ శక్తిని దేశపురోభివృద్ధికి వినియోగించాలని ఉద్బోధించారు. జరిగిన "కార్యక్రమా"నికి తనకు సంబంధం లేకపోయినా దానిని ఆ వేదికనుండి గర్హించే సాహసం ఆయన చేయలేకపోయారు. తర్వాత ప్రత్యేకంగా ముఖ్యమంత్రికి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి యీ సంఘటనలకు తమ విచారం తెలిపారట. ఏం ప్రయోజనం?

ఏమయినా జరిగిన సంఘటనలు తప్పు అని చెప్పేవారు లేకపోయారు. కాని అవి తేలికగా తీసేయాల్సినవి కాదు. లోపల కొందరిలో రాజుకుంటున్న నిప్పుకు సూచనలు. మా ఢిల్లీవెళ్ళే పి.వి. వాటిపై ఏమని రిపోర్టు చేస్తాడో చూడాలి.

## జనవాణి

### వాగ్దానాలేమయ్యాయి? ప్రజా ప్రతినిధులేమయ్యారు?

అరుణసూత్రాల మంత్రివర్గం, దాని పాలనా పాలవాలను గురించికాదు నేను వ్రాయవలసింది; నెల్లూరుజిల్లాకు చేసిన వాగ్దాన పరంపర, వాటి దుర్గతిని గురించి మాత్రమే.

మనజిల్లా మంత్రి ఆత్మకూరు సభలో మాట్లాడుతూ, వచ్చే మార్చిలో సోమశిల ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేస్తుందని వాగ్దానం చేశారు; జిల్లాప్రజలు సంతృప్తి చెందారు. కానీ మొన్న జిల్లాలో విస్తృతంగా పర్యటించిన ఆర్థికమంత్రి అనేక సభల్లో 'సోమశిల ప్రాజెక్టుకు బడ్జెటులో డబ్బు లేదు. కాబట్టి దాని ప్రస్తావన ఇప్పుడనవసరం. అది ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడింది; అంతే' అని స్పష్టంచేశారు.

ఐదవ ప్రణాళిక కాలం మూడేళ్ళు దాటింది. కానీ దాని రూపమైనా ఏర్పడలేదు. నామరూపాలు ఏర్పడని ఆ ప్రణాళికలో వుండట మన సోమశిల! అనవసరంగా వాగ్దానాలు చేయడం, వాటిని పాటించక పోవడం అన్యాయం. స్వరాజ్యం వచ్చిననాటినుండి సోమశిల ఒక ఎలక్షన్ స్టంటు కావడం శోచనీయం.

ప్రాజెక్టులకు శంకుస్థాపనలచేసి రాళ్ళువెయ్యడం పాలకులకొక సరదాగా తయారైంది. కావలికాలువకు వేసినరాళ్ళు కాకులపాలయ్యాయి. ప్రారంభించి వదిలేసిన కనుపూరుకాలువ దీనావస్థలోవుంది. డబ్బులేదుకాబట్టి కొత్తప్రాజెక్టులేవంటారు. పోనీ చిన్నవైనా పూర్తిచేస్తారాఅంటే అదీ లేదు! కనుపూరు, కావలి, నాలి, నగరత్తి

— తరువాయి 6 వ పేజీలో

SYLVANIA
& LAXMAN LTD.
World Leaders in Lighting

★

Sylvania Lamps & Lighting Products
నెల్లూరు జిల్లాకు ఆథరైజ్డు స్టాకిస్టులుగా

★

JYOTHI ELECTRICAL AGENCIES
15/203/2 Brindavan
NELLORE

వారిని నియమించినారని తెల్పుటకు సంతసించుచున్నారు

## భూపరిమితులు
(5వ పేజీ తరువాత)

సిందిగా పుత్రరువు చేయబడుతుంది. ఉత్తరువుల మేరకు భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసి వుంటుంది. తనకున్న భూమిలో తాను ఏది వుంచుకోవలెనో, ఏది ప్రభుత్వానికి స్వాధీనం చేయవలెనో అను విషయంలో రైతుకే స్వేచ్ఛ వుంటుంది కాని హక్కు మనూర్పి వివాదంగల భూమిని, మరికొన్ని రకాల భూములను నిరాకరించుటకు ప్రభుత్వానికి అధికారం వుంది. స్వాధీనమైన తర్వాత ఆ భూమిమీద హక్కులన్నీ ప్రభుత్వానికి సంక్రమిస్తాయి. ప్రభుత్వానికి స్వాధీనం కాకముందు భూములపైవున్న ఎన్‌కంబ్రెన్సెస్ (encumbrances-అరువు హామీలు వగైరా బాదరబందీ) యేమున్నా ప్రభుత్వాన్ని బద్దగించవు.

వ్యవసాయ భూముల పరాధీనము నిషేధ చట్టానికి వ్యతిరేకంగా 2-5-1972 తరువాత చేయబడ్డ పరాధీనము లేవీ చెల్లవు. ఈ చట్టం అమలులోకి వచ్చుటకు పూర్వము 5 సంవత్సరముల లోగా వ్యవసాయ భూమిని వేరువిధముగా మార్చివున్న యెడల పరిమితులకు సంబంధించి అటువంటి భూమి వ్యవసాయ భూమిగానే పరిగణింపబడును. ది. 24-1-71 తర్వాత చేసిన పరాధీనాలు భూపరిమితుల చట్టాన్ని భంగపరచు వుద్దేశ్యంతో చేయబడినవా లేదా అను విషయం ట్రిబ్యూనల్ తీర్మానించవలసివుంటుంది. ఏ పరాధీనం కాని అట్టి వుద్దేశ్యంతో చేయబడలేదని రుజువు చేసుకొను బాధ్యత రైతుమీద వుంటుంది. ఆ విధంగా రుజువుచేయలేని పక్షంలో, అటువంటి పరాధీనాలు చెల్లవు. 24-1-71 తర్వాత తీసుకున్న విడాకులు కాని, చేసిన దత్తతలు కాని చెల్లనేరవు.

ఈ చట్టం క్రింద వలువిధాలైన విషయాలు తీర్మానించుటకు, వుత్తరువులు జారీ చేయుటకు భూపరిమితుల ట్రిబ్యూనల్స్ నెలకొల్ప బడుతాయి. ట్రిబ్యూనల్ చేసినతీర్పుపై అప్పీలు చేసికొనుటకు అప్పిలెట్ ట్రిబ్యూనల్స్‌కూడా ఏర్పాటుచేయబడుతాయి. అప్పిలెట్ ట్రిబ్యూనల్ తీర్పుపై హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసుకొనే అవకాశంవుంది.

భూపరిమితుల చట్టం, నిబంధనలలోని ముఖ్యాంశాలపై వివరణలు, పరిశీలనలు మరువారం.


## TENDER NOTICE

1) Sealed Tenders in prescribed Tender form will be received by the undersigned upto 15-00 Hrs. on 10-1-75 for "Transporting of different materials from Gudur Rly. Station to Central Stores/A. P. S. B. Board/Gudur" The tenders will be opend on 16-30Hrs. on the same day

| Specification No. | Name of the Work | Aproximate value of the work | E. M. D. to be paid |
|---|---|---|---|
| 1. 6/74-75 | Transporting of defferent materials from Gudur R. S. to Central Stores, Gudur. | Rs. 18,000 | Rs 450 |

2) The prescribed tender schedule are available for sale in the office of the Divisional Elecl Engineer, Operation, Kotamitta Nellore. The cost of each tender specification is Rs. 5.15. It should be paid in the form of Demand Draft in favour of Divisional Elecl. Engineer (O) Nellore payble on State Bank of India.

3) The specification will be sold upto 5.00 p. m. on 9-1-1975.

4) Tender conditions and details are available in tender forms.

B. RAMANAIAH,
Divisional Elecl. Engineer, operation, Nellore.



నెల్లూరుజిల్లా పారిశ్రామిక వేత్తలకు,
వ్యవసాయదారులకు

మా నూతన సంవత్సర

శుభాకాంక్షలు

మీ మోటార్లకు, పంపుసెట్లకు అవసరమైన అన్నిసైజుల

పవర్ కెపాసిటర్లు

మావద్ద రెడీస్టాకునుండి కంపెనీధరలకే లభించగలవు. ప్రతి కెపాసిటరుతో 'టెస్టు సర్టిఫికేటు' (Test Certificate) గ్యారంటీ కార్డు యివ్వబడును

"PECO" వారి కెపాసిటర్లకు
ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదారులు

వెబర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్
(కన్సల్టింగ్ ఇంజనీర్స్)
జిల్లాకోర్టు ఎదుట — అరబిందోనగర్
నెల్లూరు-3.

డీలర్లుగా ఉండగోరువారు వ్యాపారవివరములకు మాతో సంప్రదించండి.


## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1400-00 |
| దొంగనంబర్లు | | 1250-00 |
| బి. ఇ. బి | | 1050-00 |
| మసూరి | | 1050-00 |
| సజ్జలు | | 1900-00 |
| రాగులు | | 1500-00 |
| ఉలవలు | తూము | 73-00 |
| పిల్లిపెసలు | | 66-00 |
| పచ్చపెసలు | | 100-00 |
| మినుములు | | 100-00 |
| మిరపకాయలు | మణుగు | 87-00 |

## మంత్రి కేశవులు
(5వ పేజీ తరువాత)

యివ్వాల్సిందిగా కోరారు. సమితిరాజా శ్రీ చంద్రశేఖరరెడ్డికూడా ఆ కోర్కెనే కోరారు. రాష్ట్రం మొత్తమ్మీద సహకార సంఘాల వద్ద నాలుగన్నర కోట్లరూపాయల గుడ్డలు నిల్వ వున్నాయని; అందులో రెండున్నర కోట్ల గుడ్డమీద పదిశాతం రిబేటివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని కేశవులు అన్నారు.

మంత్రిగారికి రెబ్బవల్లి, గూడలి, వంజివార, మెట్టు, విందూరు గ్రామ చేనేతపని వాళ్లు విజ్ఞప్తులిచ్చారు.

17 తేది సాయంకాలం మంత్రి కేశవులు నెల్లూరు చేరి, స్పిన్నింగ్ మిల్లు కొత్త కాలనీకి రిబ్బను కత్తిరించారు. దానిపేరు 'కేశవులు నగర్'! పునరావాసశాఖవారి 8 లక్షల రూపాయలతో నిర్మింపబడ్డ ఆ కాలనీ స్పిన్నింగ్ మిల్లులోని రెండువందల మంది కాందిశీకులకు కేటాయించారు. స్పిన్నింగ్ మిల్లు కెపాసిటీ 13 వేల మగ్గాల నుండి 25 వేలకు పెంచడాన్ని పరిశీలిస్తామన్నారు మంత్రి కార్మికుల నెలజీతం రు 200 ల నుండి రు 250 లదాకా పెంచే శాసనాన్ని త్వరలో ప్రవేశపెడ్తామన్నారు


మిద్దె యిండ్లు
అమ్మబడును

నెల్లూరు ఎర్రవారివీధియందున్న రెండు మిద్దెయిండ్లు అమ్మబడును.

Contact:

Sri L.V. Krishna Murthy
539 Balaji Colony
Tirupathi
Or
Dr. Arjunsingh
Kakarlavari Street
Nellore-1


కలెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు, శాసనసభ్యులు వి, మంత్రిని అభినందించారు! స్పిన్నింగ్ మిల్లు మానేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తిగారి చేతుల మీదుగా డైరెక్టర్ శ్రీ వి. యానాదయ్య మిల్లు తీరుతెన్నులు చెప్పారు.

మంత్రి కేశవులు 'వినుత వస్త్రుడు' అంకితంతో సత్కారం


పండుగల సందర్భమున!!

గొప్ప అవకాశం! త్వరపడండి!!

అన్నిరకాల డి.సి.యం. వస్త్రాలపై

10% తగ్గింపు

23-12-74 నుండి 25-1-75 వరకు
మాత్రమే

టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు, టవల్స్, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్ ప్రింటెడ్‌పాప్లిన్స్, డ్రెస్‌మెటీరియల్స్ ఎన్నోరకాలు గలవు.

డి. సి. యం. అప్రూవ్డ్ షో రూం
ట్రంకురోడ్డు — నెల్లూరు.

Phone : 1204



టెలిగ్రామ్స్ : మిల్స్

ఆఫీసు : 249
ఫోను మిల్ : 1249
రెసిడెన్స్ : 792


రైతులకు శుభవార్త

★

విత్తనము, వేరుశనగకాయ
సరసమైన ధరలకు విక్రయించబడును.
రైతులు ఈ అవకాశమును వినియోగించుకొని
మాకు తోడ్పడ ప్రార్థన.

★

శివశంకర ఆయిలు మిల్
పొదర్తి ముత్యాలు అండ్ కో.,
వేరుశనగనూనె, ఆయిల్ కేక్ ఉత్పత్తిదారులు
కొబ్బరినూనె, ఆముదం విక్రేతలు.
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2.



# ఇంటికి పునాది గట్టి
# పొలానికి విత్తనం గట్టి

తెల్లవారిఝామునే లేచి చద్దిమూట చేత్తోపట్టుకొని గోవిందయ్య కొండకింది గుంటచేను చూసుకోటానికి పోయాడు. నాలుగురోజులనుంచి కావలికాసేమనిషి రావటంలేదు. ఆ చుట్టుపక్కల పొలాలవాళ్ళందరూ ఎలాగూ నువ్వు పోతున్నావు గదా మా పొలాలుకూడా కాస్త చూస్తుండు అన్నారు.

ఈయేడే పాపం. ఆ పున్న రెండెకరాలు బాగాపండాయి గోవిందయ్యకు. చుట్టుపక్కల రైతులకు గోవిందయ్య పొలంలో పంట వింతగానేవుంది.

మంచెమీద కూచొని తన పొలంవైపు చూసుకుంటున్న గోవిందయ్య కళ్ళల్లో బంగారు కాంతులు మిలమిలా మెరిశాయి.

అవి మొక్కజొన్న కంకెలా!
ముసుగేసుకున్న బంగారపు కన్నెలా!

అలానే చూస్తూ కూచున్నాడు. అతని దేహం నేలమీద వున్నట్టు లేదు. ఆనందంలో గాలిలో తేలిపోతున్నట్టుంది.

పటికంతెలు పంపు గోవిందయ్యా .... అల్లుడొచ్చాడు అంటూ పంతులు దారివెంట పోతూ, ఆగకుండానే కేకేసి చెప్పాడు. పదేమి పంతులూ ఎరవై పంపుతా.

సాయంత్రం గోవిందయ్య కంకెలుతెచ్చి యిచ్చాడు. వెత్తుందగా పంతులు అగపట్టలేకపోయాడు.

ఈ యేడు నక్కతోకమ్మను తొక్కి పొలంలో దిగావయ్యా- ఇలేవంట ఏంచేశావోగాని.

'విత్తనాలు మంచివంట పంతులుగారు.
గవర్నమెంటు గోతవున్వారు యిచ్చారు'...

అదీకథ. పంతులుకు అప్పుడు తెలిసింది.
ఇంటికి పునాది గట్టి పొలానికి విత్తనం గట్టి....
మేలువిత్తనాలు తయారుచేసి రైతులకు అందించడానికి
ఇటీవలనే విత్తనాల కార్పొరేషన్ను స్థాపించారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు-1.

DIPR 47/74.

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.